


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 19-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 291 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గృహనిర్మాణంలో భీమిలి ప్రథమ స్థానంలో ఉంది

### రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మాత్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు



ఆనందపురం : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలను కూడా పూర్తి చేసి అందిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మాత్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తో కలిసి ఆనందపురం మండలం గండిగుండం లోని వై ఎస్ ఆర్ జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా భీమిలి నియోజక వర్గంలో ఇళ్ల నిర్మాణాలు 95 శాతం పూర్తి కానున్నాయని తెలిపారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అవసరమైన సిమెంటు, ఐరన్, ఇసుక మొదలైన వాటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి సమస్యలున్న పరిష్కరించి గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఫేజ్-, ఫేజ్ - II లలో మొత్తం 30 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చి గృహాలను నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పర్యాటకశాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గండిగుండం లో జగనన్నకాలనీ హైవే కు దగ్గరగా ఉందని, కుటుంబానికి 70 గజాల స్థలాన్ని ఇస్తూ, ఇళ్లు కట్టి ఇవ్వడం జరుగుతుందన్నారు. మావుళ్లమ్మ అనే మహిళకు రెండవ ఫేజ్ లో మంజూరు అయినప్పటికి ఆమె

తరువాయి 2లో..









# కొఠియా గ్రామాలకు వెళతాం-రక్షణ కల్పించండి

## - జిల్లా ఎస్పీని కోరిన అఖిలపక్ష పార్టీలు

## - అఖిలపక్షం లో పాల్గొన్న లోక్‌సత్తా పార్టీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, బీఎస్పీ, జనసేన పార్టీలు



విజయనగరం : ఆంధ్రప్రదేశ్, ఒడిశా వివాదాస్పద కొఠియా గ్రామాల్లో నలిగిపోతున్న గిరిజనులకు అండగా ఉండటానికి అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్షం నేతలు పర్యటించడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా పోలీసు అధికారులు తగిన రక్షణ కలిపించాలని జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ని అఖిలపక్షం నేతలు కోరారు బుధవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో ఆమెతో సమావేశమై ముందుగా వినతి పత్రం అందజేశారు అనంతరం అఖిలపక్షం నిర్వహించిన లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ తమ పార్టీ ప్రతినిధులు,ప్రజాసంఘాల ప్రతినిధులు ఈనెల 5 న కొఠియా ప్రాంతం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులకు విన్నవించామని,ప్రతిగ్రామంలో తెలుగు బోర్డు లు పెట్టాలని ఎమ్మెల్యే రాజన్నదొర, పీఓ కుర్మానాధ్ లను కోరామని,అది నచ్చక ఒడిశా అధికారులు, నాయకులు పిచ్చి,పిచ్చి గా ప్రవర్తించి అనవసర ప్రసంగాలు చేసారని ఎస్పీ దృష్టి కి తెచ్చారు,సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.కామేశ్వరావు మాటలాడుతూ కొఠియా గ్రామాలపై సుప్రీంకోర్టు స్పష్టం స్టేటస్కో ఇచ్చినప్పటికీ ఒడిశా అధికారులు, నాయకులు 22 గ్రామాల్లోని కి ఎలా ప్రవేసిస్తారని ప్రశ్నించారు మన భూ భాగంలో ఉన్న గిరిజనులను కాపాడుకోవాలని తాము అందరం పర్యటనకు వెళతామని అన్నారు సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యానారాయణ మాట్లాడుతూ,కొఠియా పేరుతో పోలీసులు యంత్రాంగం ఉండి కూడా ఆ గ్రామంలో ఎందుకు లేదని ఎస్పీ ని ప్రశ్నించారు పొలుసు యంత్రాంగం కొఠియా వివాదాస్పద గ్రామాల గిరిజనులకి అందుబాటులో ఉంటే ఒడిశా అధికారుల నాయకుల హడావుడి ఉండేది కాదని వెంటనే కొఠియా లో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎస్పీ ని కోరారు,

**త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం.ఎస్పీ**

వివాదాస్పద కొఠియా గ్రామాల్లో ఏమి జరుగుతుందో ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు వివరాలు తెలియ చేస్తున్నామని త్వరలో జిల్లా కలెక్టర్ తో సమావేశమై వివరాలు తెలియచేస్తామని రెండు రాష్ట్రాల నాయకులు అధికారు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించు కోవలసిన అవసరం ఉందని, అఖిలపక్షం తెలియచేసిన ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా నాయకులు డాక్టర్ పాండ్రంకి వెంకట రమణ, జెనసేన నాయకుడు చక్రవర్తి, కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్,భీమసింగి సుగరఫ్యాక్టరీ సాధన సమితి నేత బండారు పెదబాబు, ప్రజా సంఘాల నేతలు మమ్ముల తిరుపతి రావు,ఇప్పలవలస గోపీ,విజయనగరం యూత్ అసోసియేషన్ ప్రతినిధి అంబులెన్స్ శివ,ఆర్.ఎంపి ల అసోసియేషన్ అధ్యక్షుడు గెద్ద చిరంజీవి, లోక్‌సత్తాపార్టీ నాయకుడు తాట్రాజు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ భీమా అందజేత



గాజువాక : జీవీఎంసీ పరిధి 76వ వార్డు స్వతంత్ర నగర్ గ్రామంలో అకాల మరణం చెందిన వ్యక్తి కుటుంబానికి వైస్సార్ భీమా ను వార్డు వైస్సార్సీపీ ఇంచార్జి దొడ్డి రమణ అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో దొడ్డి రమణ మాట్లాడుతూ స్వతంత్ర నగర్ గ్రామంలో గొన్న విజయకుమార్ అనే వ్యక్తి అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి వైస్సార్ భీమా పథకం ద్వారా 100000 రూపాయలు అందజేయనున్నారు. దానిలో భాగంగా ముందుగా ఆర్థిక సహాయం 10,000 రూపాయలు వార్డు వైస్సార్సీపీ ఇంచార్జి దొడ్డి రమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ అడ్మిన్ బొకారే,వెల్ఫేర్ రామ స్వామి,వాలేంటీర్లు వార చైతన్య,కునుకు పార్వతి, గ్రామ నాయకులు కాకుల్ల మురళి,గాలి బాబురావు,వార రాంబాబు, నాయుడు సుధ, నాయుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కస్టోడియల్ మృతిపై 23 వ తేదీన విచారణ

## ఆర్‌డిఓ పెంచల కిషోర్

విశాఖపట్నం : వల్లపు దుర్గారావు అలియాస్ బాబి మరణం పై తేదీ 23-08-2021 మధ్యాహ్నం గం.2-00లకు విశాఖ పట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ మేజిస్ట్రేట్ వారి కార్యాలయం విశాఖపట్నం లో మేజిస్టీరియల్ విచారణ నిర్వహించబడునని విశాఖపట్నం ఆర్ డి ఓ కే.పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సదరు వ్యక్తి మరణమును గూర్చి తెలిసినవారు, ఆసక్తి కలిగిన వారు పై విచారణకు హాజరై సమాచారం లిఖితపూర్వకంగా గాని మౌఖికంగా గాని తెలియజేయ వలసినదిగా కోరుతున్నారు. రాజమహేంద్రవరం, రాజేంద్ర నగర్, వడ్డాది వీధికి చెందిన వల్లాపు దుర్గారావు ఎలియాస్ బాబీ తండ్రి మల్లేశ్వరరావును రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు వారు తే 24-12-2018దీన చికిత్స నిమిత్తం విశాఖపట్నం మెంటల్ కేర్ హాస్పిటల్ నకు తరలించిన పిదప వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉండగా తేదీ 25-12-2018న సాయంత్రం గం.3-40లకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందినట్లుగా సదరు వైద్యాధికారులు నిర్ధారించి నట్లు చెప్పారు.

# విజయసాయిరెడ్డి ని విమర్శించే హక్కు పల్లా శ్రీనివాస్ కు లేదు



గాజువాక: వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని విమర్శించే నైతిక హక్కు మాజీ టీడీపీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లేదని గాజువాక వైకాపా ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మండిపడ్డారు. గాజువాక బిసి రోడ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు,డీసీఎంఎస్ చైర్మన్ పళ్ళ చిన్నతల్లి ఆధ్వర్యంలో బుధవారం పత్రికా సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైకాపా గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటున్న విజయసాయి రెడ్డి పై అవాకులు చవాకులు మానుకోవాలని, అలాగే స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష పరిరక్షణ కమిటీ సభ్యులు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవడం కొరకు కూర్మన్నపాలెం నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలకు పోలీసువారి పర్మిషన్లు ఇప్పించి దాదాపుగా సుమారు 185 రోజులు కావస్తున్నా స్టీల్ ప్లాంట్ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు పూర్తి మద్దతు సహకారాలు అందిస్తున్న విజయసాయి రెడ్డి పై ఇలాంటి చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. అలాగే జూలై 20, 21వ తారీకు ల లో ఢిల్లీలో ఉన్న అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు అన్నికలిసి 2వ3వ తేదీలలో ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరాహార దీక్ష కు పర్మిషన్ లు తీసుకొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీ వెళ్లిన ఉక్కు ఎంప్లాయిస్ కార్మికుల కు మద్దతుగా నిలిచిన విజయసాయి రెడ్డి పై పల్లా శ్రీనివాసరావు అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు, మీ జాతీయ నాయకుడైనా లోకేష్ని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసినా కూడా మీరు ఎటువంటి ఇవ్వలేదని, అలాగే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనే అంశం తెరపైకి వచ్చినప్పటి నుండి నేటి వరకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని చంద్రబాబు నాయుడు గాని,లోకేష్ గాని ఎందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి లేదని ప్రశ్నించారు. రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డిని లోకల్, నాన్ లోకల్ అనే పదజాలంతో విమర్శలు చేస్తున్న మీరు మీ తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు ఇదే విశాఖపట్నంలో ఉంటున్న వెలగపూడి రామకృష్ణ బాబు ఏ ఊరు అని గంటా శ్రీనివాసరావు ఏ ఊరు అని, తెలుగుదేశం పార్టీ ఎంపీ గా పోటీ చేసి ఓడిపోయిన టువంటి భరత్ ఏ జిల్లా నుంచి వచ్చారని, అలాగే మీ పార్టీలో ఉన్న విశాఖ జిల్లా నాయకులు అనేక మంది ఈ జిల్లా వారు కాదని ముందుగా మీరు గ్రహించుకోవాలి అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో మీరు నిర్వాసితులు కి ఎటువంటి అన్యాయం చేశారని మీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అలాగే ఇలాంటి చౌకబారు మాటలు మానుకోకపోతే రానున్న రోజుల్లో గాజువాక నియోజకవర్గ ప్రజలు సరైన గుణపాఠం నేర్పుతారని అన్నారు.

ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు డీసీఎం ఎస్ చైర్మన్ పళ్ళ చిన్న తల్లి, రాష్ట్ర వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పరదేశి, కార్పొరేటర్ల మహమ్మద్ ఇమ్రాన్, కేబుల్ మూర్తి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి బొడ్డగోవింద్ బుజ్జి, రమణ, గంట్యాడ గురుమూర్తి, కోమటి శ్రీనివాసరావు, చిత్రాడ రమణ, పిట్ట రెడ్డి,మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరకు అగ్రి గోల్డ్ లో నమోదు

శ్రీకాకుళం : అగ్రి గోల్డ్ స్కీం లో డబ్బు చెల్లించిన ఒరిజినల్ రసీదు ఉన్నవారు గడువు లోపు నమోదు చేయించుకొలేని వారు లేదా గ్రామ వలంటీర్లు డేటా ఎంటర్ చేయకుండా ఉన్నవారు సమీప ఎంపీడీవో కార్యాలయాలలో తమ డాక్యుమెంట్లు ఇవ్వవచ్చని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.

ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేస్తూ ఆగస్టు 19వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇవ్వటం జరిగిందనీ ఆయన చెప్పారు. తరువాత ఎట్టి పరిస్థితుల్లోను కొత్త దరఖాస్తులు అంగీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# గృహనిర్మాణంలో భీమిలి ప్రథమ స్థానంలో ఉంది



కట్టుకుంటానని ముందుకు రావడంతో అనుమతి ఇచ్చి కట్టిస్తున్నామని తెలిపారు. ఇది ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. అంతకు ముందు మంత్రులు గండిగుండంలో వై ఎస్ ఆర్ జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అదే విధంగా గండిగుండం(194గృహాలు), శొంఠ్యాం(364గృహలు), వెల్లంకి గ్రామాలలో వై ఎస్ ఆర్ జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణాలను మంత్రులు పరిశీలించారు. ఆర్ డి ఓ పెంచల కిశోర్, హౌసింగ్ పిడి ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లి ఖార్జున బుధవారం నర్సీపట్నం పర్యటనలో భాగంగా 17వ వార్డు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది వారు చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో పాపులేషన్ ఎంత మంది ఉన్నది, ఎన్ని రైస్ కార్డులు ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను అడిగారు.

సర్వీసులకు సంబం ధించి నిర్ధిష్ట కాలవ్యవధిలో పెండింగ్ లేకుండా పరిష్కరిం చాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకా లకు సంబంధించి బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. అర్హులైన వైఎస్ఆర్ చేయూత లబ్దిదారులకు పథకాలు అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ అసిస్టెంట్ ప్రతి రోజు ఫీల్డ్ విజిట్ చేయాలని ఆదేశించారు. రైస్ కార్డులు ఉన్నవారికి నిర్ధేశించిన సమయానికి ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. అదే విధంగా హెల్త్ కార్డులు వివరాలను అడిగారు. వైఎస్ఆర్ గృహ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చింది అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో పనిచేసిన వాలంటీర్ల సమస్యలను అడగగా కొన్ని చోట్ల బయోమెట్రిక్ మెషీన్లు పని చేయటం లేదని వారు తెలుపగా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ పర్యటనలో జాయింట్ ఎం.వేణుగోపాల రెడ్డి, ఆర్‌డిఓ అనిత, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ జయ తదితరులు పాల్గొన్నారు.



# భమిడికలొద్దు గ్రామంను పర్యటించిన కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ కమిటీ



విశాఖపట్నం : నాతవరం మండలం భమిడికలొద్దు గ్రామంలో కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ కమిటి బుధవారం పర్యటించింది. ఆ ప్రాంతంలో లేటరైట్ మైనింగ్ గనులకు సంబంధించి జాతీయ హరిత ట్రిభ్యునల్ ఆదేశాల మేరకు కమిటీ రావడం జరిగింది.

అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎల్ల మురుగన్, సైంటిస్టు సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ ఎం.వేణు గోపాల రెడ్డి, ఆర్‌డిఓ అనిత, తాసిల్దార్ జానకమ్మ, గనుల శాఖ డిడి సూర్యచంద్ర, డిఎఫ్ఓ సూర్యనారాయణ, సర్వే ల్యాండ్ రికార్డ్సు ఎడి కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ ప్రమోద్ కుమార్ రెడ్డి, రూరల్ సి ఐ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జిని కలిసిన చిన్నా



పరవాడ : పరవాడ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన వియ్యపు చిన్నా పరవాడ మాజీ ఎమ్మెల్యే,పెద్దలు గండి బాబ్జిని ఆయన నివాసంలో బుధవారము మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ పదవి ఒక అలంకరంలా భావించకుండా బాధ్యతగా నిర్వర్తించాలని, అందరిని కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. యువతకు టీడీపీ పెద్దపీట వేస్తుందన్నారు. 2024 లో పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయా లని, నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భుజం తట్టి ప్రోత్సహించి అభినం దనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో....

పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి అట్టా సన్యాసి అప్పారావు మరియు విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తగరపువలస బాలాజీనగర్ ప్రైమరీ స్కూల్లో విద్యాదీవెన కిట్లు పంపిణీ



భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ 1వ వార్డ్ తగరపువలస బాలాజీనగర్ ప్రైమరీ స్కూల్లో జగ్గుపిల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో....

కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు చేతులు మీదుగా విద్యాదీవెన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నాయకులు జీవి రమణ, వెంపాడ రమణ, కొప్పల కృష్ణ, ప్రసన్న ,తమ్మిన అశోక్, కొండ్రు రమణ, బంక శ్రీను, స్కూల్ చైర్మన్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.



శ్రావణ మాసం సందర్భంగా బుధవారం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో 16 మంది పాస్టర్ ద్వారా జరిగిన కుంకుమార్చన లో ప్రత్యక్షంగా 15 మంది పాల్గొనుట జరిగింది.

# ఈకేవైసి నమోదు కోసం అవస్థలు



బారులు తీరిన ప్రజలు

గొలుగొండ : ఈకేవైసి నమోదు కోసం గొలుగొండ ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు బారులు తీరారు. రేషన్ కార్డుల్లో పేర్లు కలిగిన లబ్ధి దారులు ఈ నెల 19 లోగా ఆధార్ కార్డులతో ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని అధి కారులు సూచించడంతో ఆధార్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. ఈకేవైసి నమోదు కాకపోతే వచ్చే నెల నుంచి రేషన్ నిలిపివేస్తామని అధికారుల హెచ్చరికలతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈకేవైసి గడువును పెంచాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధర్మవరం పాఠశాలలో విద్యాకానుకలు పంపిణీ



కొయ్యూరు : కొయ్యూరు మండలం ధర్మవరం ఎంపీపీ స్కూల్ టీచర్ మాధవి అధ్యక్షతన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లో డౌనూరు పంచాయతీ సర్పంచ్ పొట్టిక భవాని, ఉపసర్పంచ్ గదబరి రాజుబాబు, ధర్మవరం వార్డ్ మెంబర్ గదబరి నూకరత్నం, గ్రామ వాలంటరీ ఆకుసింగి లక్ష్మి, గోటూకూరి రాజుబాబు, స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్, స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు వైసిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హోండా సిటీ కార్, 5 లక్షల విలువైన గంజాయి సీజ్

### వ్యక్తి ని అరెస్టు చేసిన ఎస్ఈబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్గొన్న ఎస్సై, సిబ్బంది



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : హెూండా సిటీ కార్ లో ఐదు లక్షల రూపాయలు విలువైన గంజాయి అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని ఎస్సి బి స్టేషన్ ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బ

ుధవారం ఉదయం ఆయన మాట్లాడుతూ...

గబ్బాడ వంతెన వద్ద రూట్ వాచ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానం వచ్చి హెూండా సిటీ ఏపీ 31 ఏజే 4499 కారులో ఒక్కొక్క పేకెట్ 2 కేజీల బరువు ఉన్న ప్యాకెట్లను 110 ప్యాకెట్లు కారులో అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి గంజాయితో పాటు కారు, సెల్ఫోన్ సీజ్ చేశామన్నారు.నిందితుడు విశాఖపట్నం జిల్లా రోలుగుంట మండలం రత్నం పేట గ్రామానికి చెందిన తమటపు ప్రసాద్ (25) ను అరెస్ట్ చేశామన్నారు.యస్ ఈ బి స్టేషన్ ఏస్ ఐ చంద్రశేఖర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# పౌష్టికాహారం పై శిక్షణా కార్యక్రమం





భీమునిపట్నం : ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్ కుటుంబ బలోపేత కార్యక్రమం లబ్దిదారులు పౌష్టి కాహారం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక తోట వీదిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహాత్మాగాంధీ కాన్సర్ ఆసుపత్రి నుండి డాక్టర్ బి పూజిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు మరియు పిల్లలకు పౌష్టి కాహారం పై వివిధ ఆహార పద్దతులు స్థానికంగా లభ్యమయ్యే ఆకుకూరలు పండ్లు మరియు చిరు దాన్యాలు వారంలో రెండు రోజులు మాంస కృతులు ఉండే చేప మాసం గుడ్లు మిగిలిన వారాల్లో పప్పు దినుసులు ఆకుకూరలు గుడ్లు వలన పిల్లలో శారీరక పెరుగుదల ఆరోగ్యం రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పిల్లల ఆరోగ్యం కై వారి యొక్క బోజన అల వాటు వ్యాయామం పై ఆధారపడి ఉటుందని కావున తల్లులు అందరూ సమ తుల్య ఆహారం పై అవగాహన కలిగి అన్ని పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ ఛార్జ్ కె దుర్గ రాజు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం కార్యాలయమును సందర్శించిన

## సైనిక సంక్షేమ అధికారి హరి ప్రసాద్



విశాఖపట్నం : ఐఆర్ఎఎస్ హరి ప్రసాద్ న్యూ ఢిల్లీ వారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి వారి కార్యాలయము, విశాఖపట్నం కార్యాలయమును సందర్శించినారు. వారు విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలలోని మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమము గురించి చర్చించినారు. ముఖ్యముగా పెన్షన్ కేసులు, మాజీ సైనికులకు ఉద్యోగ అవకాశములు, ఎక్స్-సర్వీసుమాన్ హెల్త్ స్కీం (ఇసిహెచ్ఎస్) మరియు కేంటీన్ విషయములు గురించి చర్చించినారు. విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లాలలో సైనిక భవనముల నిర్మాణము గురించి కుడా చర్చించినారు. వివిధ గొంటుల కు సంబందించి తీసుకునే దరఖాస్తులను సరళీకృతం చేయవలసినదిగా మరియు ప్రైవేట్ సంస్థలలో మాజీ సైనికులకు ఉపాధి అవకాశములు గురించి కుడా చర్చించినారు. వారి వారి సమస్యలను తెలుసుకుని కేంద్ర ప్రభుత్వము మరియు వివిధ శాఖలతో సంప్రదించి పరిష్కరి స్తామని తెలియ జేశారు. ఈ సమావేశమునకు మజ్జి కృష్ణారావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, విశాఖ పట్నం మరియు విజయ నగరం, జి.సత్యా నందం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, శ్రీకాకుళం వారు, మరియు రిటైర్డ్ సైనిక అధి కారి అయిన లేఫ్టినంట్ కల్నల్ భాషా, మరియు మూడు జిల్లాల నుండి మాజీ సైనిక సంఘం ప్రతినిధులు ఈ సమా వేశములో పాల్గొన్నారు.



# సమాజం లో అందరికి సహాయం చేయాలన్న ఎజండాతో ప్రారంభించిన కేఎన్ఆర్ ట్రస్టు



విశాఖపట్నం : సమాజం లో అందరికి సహాయం చెయ్యాలన్న ఎజండాతో ప్రారంభించిన కేఎన్ఆర్ ట్రస్టు చైర్మన్,జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తాను ఇచ్చినమాటకు కట్టుబడి అందరికీ సహాయం చేస్తున్నారు. బుధవారం వార్డు పరిధిలోని నందివీధి కి చెందిన వై.గాయత్రీ అనే నవ వధువుకు తాళిబొట్టు, చీర,జాకెట్,పసుపు కుంకుమలు అందచేశారు. రమేష్ పాడి, ఉమా,జానకి, హేమ, కుమారి, సూరి, ఝాన్సీ తదితరుల సమక్షంలో వధువు కు అందచేసి ఆమెలో ఆనం దం నింపారు.

ఈ సందర్భంగా వధువు గాయత్రీ మాట్లా డుతూ ఎంతోమందికి సహాయ పడ్డ సహాయంచేసి సేవా తత్ప రునిగా పేరుగాంచిన నాగరాజు చేతుల మీదుగా తాళిబొట్టు తీసుకోవడం ఆనం దంగా ఉంది. కార్పొరేటర్ గా ఎన్నుకుని వార్డు ప్రజలు సంతోషంగా ఉన్నారని,అయన చేసిన సేవలను వార్డు ప్రజలు ఎన్నటికీ గుర్తుంచుకుంటారన్నారు.

# ొట్కైరీఖౌ ఒ్కఃహ్హ్ౌటఊ ీ్రాజబ్గవి దీర్చ్ఛోర్లీఊటఊ





రిజిస్ట్రాక్ క్రిష్ణమోహన్కు శుభాకాంక్షలు తెలుపుతున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమతలు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్య క్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.రిజిస్ట్రార్కు పెద్దసంఖ్యలో ఉద్యోగులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయన కార్యాలయానికి విచ్చేసి అభినందించారు.

# విజయభాను సంపాదకీయం

## స్కూల్ క్లస్టర్‌తో నాణ్యమైన విద్య

విద్యార్థుల చేరిక (ఎన్‌రోల్‌మెంట్) అనే సవాల్‌ను దేశంలో పాఠశాల విద్య ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్య క్షీణదిశగా పయనిస్తున్నది. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, చేరిక సగానికి పడిపోయింది. ఇలా తక్కువ విద్యార్థులున్న పాఠశాలలను సాధారణంగా తక్కువ ఎన్‌రోల్‌మెంట్ ఉన్న స్కూల్స్‌గా పరిగణిస్తున్నారు. ఇవి సాధారణంగా ఏకోపాధ్యాయ పాఠశాలలై ఉంటున్నాయి. ఈ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుడు అనేక బోధనేతర పనులతోపాటు, పాఠశాలలో ఉన్న తరగతులకు అన్ని సబ్జెక్టులు చెప్పాల్సి వస్తున్నది. దీనికి పరిష్కారం స్కూల్ క్లస్టర్ విధానమే అసలైన పరిష్కారం.

బోధన, బోధనేతర కార్యాచరణద్వారా విద్యార్థులు సమగ్రాభివృద్ధి సాధించేటట్లు చూడటమే విద్య అంతిమ లక్ష్యం. 1988 నుం చి విధాన పరంగా సెకండరీ స్కూల్ లెవల్ నుంచి వృత్తివిద్యకు ప్రాధాన్యమిచ్చారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితి ఏమంటే.. చాలా పాఠశాలలు కనీస సౌకర్యాల లేమి, వనరుల కొరతతో సతమతమవుతున్నాయి. ఆర్థిక వనరులే కాకుండా, మానవ వనరులు అంటే సరియైన ఉపాధ్యాయులు లేని పరిస్థితి కూడా ఉంటున్నది. ఇక చిత్రకళ, గేమ్స్-స్పోర్ట్స్, సంగీతం, క్రాఫ్ట్ లాంటి వాటి గురించి చెప్పేదేముంటుంది? వీటన్నింటికీ భౌతిక అవసరాలు ఆట వస్తువులు, గ్రంథాలయం, ప్రయోగశాల లాంటివి చాలా పాఠశాలల్లో అందుబాటులో లేవు. కొన్నిబడుల్లో ఇవి ఏదో మేర ఉన్నా.. వాటిని వినియోగంలోకి తెచ్చే విధంగా సక్రమ నిర్వహణ ఉండటం లేదు. ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవరోధాలుగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలోనే '2020- నూతన విద్యా విధానం' (ఎన్‌ఈపీ) సిఫారసుల్లో పాఠశాల విద్యకు సంబంధించి 'స్కూల్ కాంప్లెక్స్' లేదా 'స్కూల్ క్లస్టర్' విధానం గురించి నొక్కి చెప్పింది. ఈ విధానంలో సమీప పాఠశాలలను ఒక క్లస్టర్ లేదా గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. నిజానికి ఇది కొత్తదేమీ కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ హయాంలోనే ఈ విధానాన్ని అనుసరించారు. స్వాతంత్ర్యానంతరం 1960లో కొఠారి కమిషన్ కూడా దీన్నే సూచించింది. ఈ క్లస్టర్ విధానాన్నే 1970ల్లో ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియాల్లో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో అమలు చేశారు. సమీప పాఠశాలలను కలిపి ఒక 'కోర్ స్కూల్'గా ఏర్పడటాన్నే స్కూల్ క్లస్టర్ అనొచ్చని యునెస్కో దీన్ని నిర్వచించింది. ఒకే భౌగోళిక పరిసరాల్లో ఉన్న పాఠశాలలను ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేస్తారు. వాటికి అవసరమైన భౌతిక, మానవ, ఆర్థిక వనరులను వినియోగించుకునేందుకు వీలుగా క్లస్టర్‌లుగా ఏర్పాటు చేస్తారు. దీంతో అవి నిర్వహణతో పాటు, ఉపాధ్యాయులను మార్చుకోవటంతో పాటు వనరులను పంచుకొంటాయి. వనరుల లేమి పరిస్థితుల్లో ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ విధానం ఫలితంగా.. ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి అవసరమైన మరో పాఠశాలకు వినియోగించుకోవటం, బోధనా ఉపకరణాలు పంచుకోవటం.. ఓ క్లస్టర్‌లో ఉన్న పాఠశాలలు సమిష్టిగా చేస్తాయి. దీని ద్వారా నిర్వహణాపరమైన సమస్యలను అధిగమించటమే కాకుం డా.. బోధనా పరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం, అభివృద్ధి చేసుకోవటం జరుగుతుంది. ఈ విధంగా ఒక ప్రాంతంలోని విద్యానైపుణ్యాలకు క్లస్టర్ కేంద్రంగా ఉపకరిస్తుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పడిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఏకీకృతం చేయటం, హేతుబద్ధీ కరించటం అనే విధానాన్ని అనుసరిస్తున్నాయి. తద్వారా ప్రాథమిక స్థాయిలో పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం ప్రధాన కర్తవ్యంగా వ్యవహరిస్తు న్నాయి. పాఠశాలవిద్య వికేంద్రీకరణ ద్వారా వనరుల సమీకరణ, నైపుణ్యాలు పంచుకోవటం, సమర్థంగా వినియోగించు కోవటం లాంటివి సుసాధ్యం అవుతాయి.

విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞ, క్రమశిక్షణ, సమగ్రాభివృద్ధి గురించి నూతన విద్యావిధానం-2020 నొక్కి చెప్పింది. దాంతో పాటు విద్యార్థుల ప్రత్యేక ప్రజ్ఞను గుర్తించి అభివృద్ధి చేయటానికి ప్రాధాన్యమిచ్చింది. విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా సాగే ఓ సమగ్ర కార్యాచరణగా ఉండాలని అభిలషించారు. భాషా నైపుణ్యాలతో పాటు, గణితం, పరిసరాల విజానం గురించి బోధించటానికి తగువిధంగా టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. అలాగే విద్యాసంస్థలు ఆయా సంస్థల్లో మానసిక నిపుణులు, సంఘసేవా కార్యకర్తల సహకారంతో విద్యార్థులు సమున్నతంగా ఎదిగే విధంగా కృషిచేయాల్సి ఉన్నది.

పరిమితమైన ప్రభుత్వ వనరుల నేపథ్యంలో పాఠశాలలకు అవసరమైన వసతులు, వనరుల కల్పన అసాధ్యంగా మారింది. ఈ పరిస్థితుల్లోనే స్కూల్ క్లస్టర్ విధానం ఎంతో ఉపయుక్తంగా మారింది. దీని ద్వారా అదనపు ఆర్థిక వనరుల అవసరం లేకుండానే సమస్యలను అధిగమించవచ్చు. ఉదాహరణకు.. ఒక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడిని అవసరమైన పాఠశాలకు వినియోగించు కోవటం ద్వారా ఆర్థిక భారం సమస్యను పరిష్కరించుకోవచ్చు. అలాగే ఇతర ఉపాధ్యాయులను కూడా అవసరమైన చోట సద్వినియోగ పర్చుకొని విద్యార్థుల అవసరాలను తీరుస్తూ సమగ్రాభివృద్ధికి తోడ్పడవచ్చు.

# వ్యక్తి కంటే వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- వర్సిటీలో 71 మందికి పదోన్నతులు - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రాయూనివర్శిటీ : వ్యక్తికంటే వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ సెనేట్ మందిరంలో ఏయూ ఉద్యోగులు 71 మందకి పదోన్నతులు కల్పించారు. డిప్యూటి రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరిండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతలు కల్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని దేవాలయంగా భావించాలన్నారు. పనిని గౌరవిస్తూ సమర్ధవంతంగా సేవలు అందిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. సమయ పాలన ఎంతో కీలకమని, వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో ప్రతీ వ్యక్తి పనితీరును, ప్రగతిని గణించడం, పరిశీలించడం జరుగుతుందన్నారు. పరిపాలనా రాజధానిగా రూపాంతరం చెందుతున్న విశాఖ నగరంలో మరిన్ని ప్రైవేటు, విదేశీ విద్యా సంస్థలు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటికి ధీటైన పోటీ ఇస్తూ పనిచేయడం మనందరి బాధ్యత అన్నారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకుంటూ వారికి వేగవంతమైన సేవలు అందించడం అవసరమన్నారు. విశ్వవిద్యాలయం ఉద్యోగులకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కార్డులు మంజూరు చేయడం, వాక్సినేషన్ చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి ఆంధ్రవిశ్వవిద్యాలయంపై ప్రత్యేక ఆసక్తి ఉందన్నారు.

ఏయూను జాతీయ స్థాయిలో అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా నిలపాలని ఆయన నిరంతరం సూచిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏయూఇయూ అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు మృతి



విశాఖ క్రైమ్ : బంధువులు ఇంటికెళ్లి మరల తమ ఇంటికి వెళుతున్న సమయంలో లారీ డీ కొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజువాక జగ్గూ జంక్షన్ కు చెందిన ఎన్ నాగేశ్వరరావు, ఎన్ రమాదేవి భార్యాభర్తలు మర్రిపాలెం లో తమ బంధువులు ఇంటికిద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వెళుతున్న సమయములో లారీ ఢీకొనడంతో ఒకరు సంఘటన స్థలంలో మృతి చెందగా భార్య రమాదేవి హాస్పటల్ కు తరలిస్తుండగా మధ్యలో మృతి చెందింది అని పోలీస్ లు తెలిపారు కేసు నమోదు చేసి మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తము కేజీహెచ్ కు తరలించమని పోలీసులు తెలిపారు.

# ఏడుగురు సబ్ రిజిస్ట్రార్లపై సస్పెన్షన్ వేటు

అమరావతి: రాష్ట్రంలో నకిలీ చలానాల కుంభకోణంపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు విచారణ వేగవంతం చేశారు. ఈ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఏడుగురు సబ్ రిజిస్ట్రార్లపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ అక్రమాలపై తొమ్మిది క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు భవిష్యత్ లో ఈ తరహా అక్రమాలకి చోటు లేకుండా సాఫ్ట్ వేర్ లో మార్పులు చేశారు. మరోవైపు నకిలీ చలానాల కుంభకోణంపై రెండు రోజులలో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాదికారులు నివేదిక ఇవ్వనున్నారు. అత్యధికంగా కృష్ణా జిల్లాలో సమారు రూ.3 కోట్ల వరకు స్కాం జరిగినట్లు అధికారులు గుర్తించారు.ఆ తర్వాత కడప జిల్లాలో కోటి రూపాయిలకి పైగా స్కామ్ జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమార్కులపై చర్యలతో పాటు రికవరీపై దృష్టి సారించి ఇప్పటి వరకు 50 శాతం వసూలు చేశామని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 17 రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఈ అక్రమాలు బయటపడ్డాయి...ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులగా అధికారులు ఆయా కార్యాలయాలలో 65 లక్షల రిజిస్టర్డ్ డాక్యుమెంట్లని తనిఖీ చేయగా 30 వేల డాక్యుమెంట్లలో నకిలీలని గుర్తించినట్లు తెలుస్తోంది.

దీంతో ఉన్నతాధికారులు అక్రమార్కులపై చర్యలకి ఉపక్రమించారు. ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తుకి కమీషనర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్స్ అదనపు ఐజి ఆద్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసారు.

## కవి సమయం

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : శ్రావణ; తిథి: ద్వాదశి రా.9.57; పూర్వాషాఢ రా.10.50; వ.ఉ.9.16ల 10.46. | గురువారం 19-08-2021

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శు భకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.



# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీ శ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపాయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ఠ మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# పెచ్చులూడి పడుతున్న పాఠశాల పైకప్పు

- భయం గుప్పిట్లో విద్యార్థులు - శిధిల వ్యవస్థలో బీరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల
- విద్యార్థుల తలలపై పెచ్చులూడి పడుతున్న అదే భవనములో బోధన - స్కూల్ కు పిల్లలకు పంపించాం అంటున్న తల్లిదండ్రులు
- తక్షణమే బీరం గ్రామంలో స్కూల్ భవనం నిర్మించాలి - గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయక కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్





విశాఖపట్నం జిల్లా హుకుంపేట /పాడేరు : విశాఖ మన్యం ఆదివాసీ ప్రాంతమైన హుకుంపేట మండలం ములియపుట్టు పంచాయతీ బీరం గ్రామంలో లో 50 సంవత్సరాలకు పైబడిన పురాతన భవనం లో 27 మంది పిల్లలు చదువుతున్నారు. పాఠశాల భవనం చూస్తే మాత్రం శిథిలావస్థకు చేరుకుంది. భవనం ఏరోజు ఏ క్షణంలో కూలి పోతాయో తెలియని పరిస్థితి ప్రాణాలు అరచేతి గుప్పెట్లో పెట్టుకొని చదువుకుంటున్న విద్యార్థులు పొరపాటున విద్యార్థుల తలలపై పెచ్చులూడి పడే అవకాశం ఉంది తప్పని పరిస్థితుల్లో ఆ భవనంలోని పాటలు బోడిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు పెచ్చులూడి విద్యార్థులు తలలు పగిలిన కుట్లు కుట్టటానికి ఫ్రీగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేస్తున్నాయ్, అణా పద్ధతిలోనే ప్రభుత్వం ఉంది తప్ప విద్యార్థుల ప్రాణాలు కాపాడాలి. కొత్త స్కూల్ భవనం నిర్మాణం చేయాలి అన్న పద్ధతిలో ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ దీటుగా తీర్చిదిద్దుతామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం బీరం గ్రామంలో స్కూల్ భవనం విషయమై అనేక మార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా వాటిపై కన్నెత్తి చూడడం కాదు గాని పట్టించుకునే నాధుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు రేఖల్ని మారుస్తామని చెప్తున్న ప్రభుత్వం బీరం ప్రభుత్వ పాఠశాల భవనం లో ఒక్కసారి పరిశీలించి చూడాలని అక్కడ విద్యార్థులు పడుతున్న బాధ మీకు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో పిల్లలకు ఎలా స్కూల్లో పంపించాలని అందుకే రేపటి నుంచి పిల్లలకు స్కూల్ కి ఎవరికి పంపేది లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే హుకుంపేట మండలం బీరం గ్రామంలో స్కూల్ భవనం ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో భారీ ఎత్తున ఆందోళన చేయవలసి ఉంటుందని. తక్షణమే ప్రభుత్వం అరకు ఎమ్మెల్యే ,ఎంపీ , జిల్లా కలెక్టర్, పిఓ పాడేరు, పాడేరు సబ్ కలెక్టర్ స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వగ్గు రాజు బాబు, గోల్లూరి సాల్మన్ రాజు, ఓలేసు. శ్యాం సుందర్ రావు, బోయపల్లి కోటి బాబు వైస్ సర్పంచ్, అర్మ శ్రీను ,గంజాయి సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీ పాలశీతలీకకరణ ఏర్పాటు



గొలుగొండ : గొలుగొండ మండలం కొమిర గ్రామంలో బుధవారం విశాఖ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి ప్రతి రోజు గబ్బాడ కేంద్రం వరకు రైతులు పాలు తీసుకెళ్లిడం జరిగేవని, ప్రస్తుతం గ్రామంలో పాలసెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని విశాఖ డెయిరీ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు రాజబాబు, చోద్యం మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొల్లి అప్పలనాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, చిటికెల రాజుకుమరి, రూట్ సూపర్‌వైజర్ పాల రైతులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



గొలుగొండ : గొలుగొండ మండలం రావణాపల్లి గ్రామం గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జగనన్న విద్య కానుక కిట్లను వైసిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కొల్లు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యావంతులు కావడానికి ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు రాము, లోవరాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు మడిపల్లి అచ్చిరాజు జయంతి సందర్భంగా..
# వివేకానంద సంస్థలో సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం : సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ సంఘ సేవకులు, వివేకానంద సంస్థకు.. ఆత్మీయులైన స్వర్గీయ మడిపల్లి అచ్చిరాజు జయంతి సందర్భంగా.. వివేకానంద సంస్థలో..పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైసీపీ నాయకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. 300 మంది అన్నార్తులకు భోజనాలు ప్యాకెట్లు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు, కుటుంబ సభ్యులు, సహచర పాత్రికేయులు, స్నేహితులు, బంధువులు.. స్వర్గీయ అచ్చిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

# తాణాంలో జగనన్న విద్యాకానుక పంపిణీ

## తాణాం సర్పంచ్ కన్నూరుదేవి వెంకటరమణ



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక పంపిణీ చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాణాం సర్పంచ్ కన్నూరుదేవి వెంకటరమణ హజరై అమే చేతులుమీదగా పంపిణీ చేసారు. అనంతరము తాణాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ మాట్లడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులుతో పాస్ అయి పాఠశాలకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వర్రిమంగలక్ష్మి ప్రధానో పాధ్యాయులు చిట్టి బాబు, త్రినాధరావు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# గంట స్తంభం యొక్క సమస్యలు పరిష్కరించాలన్న మంత్రి అవంతి



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ -3 వార్డులో ఉన్న గంట స్తంభం ప్రతిష్టాత్మక కట్టడం కొన్ని సాంకేతిక లోపాలు కారణంగా గడియారం పనిచెయ్యడం లేదు అని విషయం తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గతంలో పోర్టు నిధులతో గంటస్తంభం అభివృద్ధి చేసానని ఇప్పుడు సాంకేతిక లోపాలు కారణంగా గడియారం పని చెయ్యకపోవడం బాధాకరం అని తెలిపారు. మంత్రి వెంటనే జిల్లా అధికారులను గంట స్తంభం యొక్క సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు మంత్రి ఆదేశాలతో జివియంసి ఇఇ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ పోలంగి శ్రీనివాసరావు మరియు టెక్నికల్ డిపార్ట్మెంట్ మధు సందర్శించి 10 రోజుల్లో ఈ సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 3 వార్డు ఇన్ ఛార్జ్ మైలపల్లి భారతి షణ్ముఖరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరి ఎల్లాజి, అల్లిపిల్లి నర్సింగ రావు అధికారులు పాల్గొన్నారు.

# విభాగాలలో ఆకస్మిక తనిఖీలు జరిపిన రెక్టార్

- హాజరు పట్టికలు సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహం - విధినిర్వహణలో అలక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు



ఆంధ్రాయూనివర్సిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో పలు విభాగాలలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ఆకస్మిక తనిఖీలు జరిపారు. బుధవారం ఉదయం ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలను ఆమె తనిఖీ చేశారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో హాజరు పట్టికలు సక్రమంగా లేకపోవడాన్ని రెక్టార్ గుర్తించారు.సిబ్బంది ముదస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం, హాజరు పట్టికల్లో ఆచార్యులు, సిబ్బంది, పరిశోధకుల సంతకాలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా వీటిపై విభాగాధిపతి పర్యవేక్షణ లేకపోవడం, విభాగాధిపతి సంతకాలు సైతం లేకపోవడాన్ని గమనించారు. ఇదే విషయంపై విభాగాధిపతిని సైతం ప్రశ్నించారు. ఆచార్యులు, సిబ్బంది తప్పనిసరిగా ఉదయం విభాగానికి హాజరై సంతకాలు చేయాలని స్పష్టం చేశారు. ఆచార్యులు బోధన టైంటేబుల్, పరిశోధకుల హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. విభాగాలలో ఆచార్యులు హాజరు పట్టికల్లో సక్రమంగా సంతకాలు పెట్టక పోవడాన్ని గమనించి వివరాలు నమోదు చేసుకున్నారు. వీరికి త్వరలో వివరణ కోరే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఫెలోషిప్ పొందుతున్న పరిశోధకులు వర్సిటీకి రావాలని, బోధన విధుల్లో భాగం కావాలని తెలిపారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో బోధనేతర సిబ్బంది హాజరు పట్టిక నిర్వహణ బాగుందని కితాబు ఇచ్చారు. రెక్టార్ వెంట రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబులు ఉన్నారు.


**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHIMUNIPATNAM**
**O.S. 68/2020**

Between :
Syndicate Bank,(Now Canara Bank) Mangalapalem Branch, situated at Main Road, Mangalapalem, Kothavalasa Madal, Vizianagaram Dist.,
Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And
M/s. Sri Ayyappa Saree & Cloth Centre, Rep. by its Proprietor & Another ...Defendants

**SUMMONS**

To,
**Defendant No.2 :**
Sri Godogala Bhaskara Rao, S/o. Ramadasu,
Hindu, aged 59 years, R/at D.No.5-125, Pragathi Nagar.
Opp. Petrol Bunk, Pendurthi, Pendurthi Mandal,
Visakhapatnam District.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **26-08-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-08-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**K.V.S.G. SHARMA,** Advocate
Pendurthy, Visakhapatnam.
Cell :9849124622.



**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHIMUNIPATNAM**
**O.S. 71/2020**

Between :
Syndicate Bank,(Now Canara Bank) Mangalapalem Branch, situated at Main Road, Mangalapalem, Kothavalasa Madal, Vizianagaram Dist.,
Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And
M/s. P.R.Style In Steel, Rep. by its Propritrix Smt. A. Prameela & Another ...Defendants

**SUMMONS**

To,
**Defendant No.2 :**
Smt. P. Varalakshmi, W/o. Sarva Rao,
Hindu, aged 33 years, R/at D.No.1-47-1-1, MIG-22,.
Sector-1, Near Teja Apartments, MVP Colony,
Visakhapatnam .

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **26-08-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-08-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**K.V.S.G. SHARMA,** Advocate
Pendurthy, Visakhapatnam.
Cell :9849124622.



**IN THE HON'BLE COURT OF IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.521/2020 AND I A 283/2020**

Between:
Sri Chenna Jagadeshi ...Plaintiff & Petitioner
And:
1.Nammi Maheswari
2.Sri Nammi Venu Gopala
3. Kum Nammi Valli ...Defendants & Respondents

**NOTICES IN SUIT AS WELL AS IA**

**D1)** Smt Nammi Maheswari W/o late Venu Babu, aged 53 years, Hindu, house hold duties, residing at Door No 35-TF-1, Marikavalasa, Komadhi, Madhurawada, Visakhapatnam-530048.
**D2)** Sri Nammi Venu Gopala son of late Venu Babu, aged 27 years, residing at Door No 35-TF-1, Marikavalasa, Komadhi, Madhurawada, Visakhapatnam-530048.
**D3)** Kum Nammi Valli D/o late Venu Babu, aged 22 years, residing at Door No 35-TF-1, Marikavalasa, Komadhi, Madhurawada, Visakhapatnam-530048.

పైన ఉదహరించిన దావా నమ్మిలేటు వేణుబాబు గారు మరియు ఎస్టేటుకి వారసులైన మీ పైన వివరించిన దావా రూ॥2,69,600/- వడ్డీ, కోర్టు ఖర్చులు వగైరాలకు మరియు IA 283/2020 U/ order 38, Rule 5 CPC ఇంట్రిం అటాచ్‌మెంటు ప్రకారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో విశాఖపట్నం O.S. 673/2015 దావాలో నిలిచియున్న డిక్రీ ఎమౌంటుకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు **తే.14-09-2021దీన ఉదయం 10.30 ని॥ లకు** స్వయంగా కాని, వకీలు గారి ద్వారా కాని ఈ కోర్టులో హాజరై మీ సమాధానం నిమిత్తం ఆర్డరు వేయడమైనది. తప్పిన యెడల మీ పరోక్షమందు పై దావా విచారించి తీర్మానించుట జరుగును.

(As per order of the Hon'le Court)
విశాఖపట్నం,
తే.09-08-2021
**S.K. S.K.SARMA**
**Advocate for Plaintiff & Petitioner**
**Cell No: 9848230073.**



**IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**MVOP 340/2021**

**Between:**
**1.Smt Manda Vijayalaxmi and 3 others ...Petitioner**
**And:**
**1.Sri Duvvada Veerubabu and 2 others ...Respondent**

**NOTICE**

**To RESPONDENT NO.1**
**Sri Duvvada Veerababu S/o Simhachalam, Hindu, age 23 years, Resident of Block 24, Tf-8, YSR Colony, Kommadai Visakhapatnam.**

Please take notice that the above named petitioner has instituted the above M.V.O.P 340/2021 against you and the matter stands posted for your appearance. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **06-09-2021 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the material available in the court.

**M.APPA RAO**
**D.PRASAD**
**D.GURUVULU**
**Advocates,**
**Visakhapatnam**
**CELL: 9885111921**



**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGEAT : VISAKHAPATNAM**
**A.O.P.26/2020**

Between :
M/s. Shriram City Union Finance Limited,
Dwaraka Nagar Branch, Visakhapatnam …Petitioner
And
S.Appala Raju & others …Respondents
To,
**Respondent No. 2**
**Sampanga Yugandhar,** S/o. Venkata Rao,
D.No.55-7-73/2, Old Venkojipalem,
HB Colony, Visakhapatnam-22.

**NOTICE UNDER SECTION 9 OF ARBITRATION AND CONCILIATION ACT 1996**

Take notice that the above named petitioner company has instituted the above AOP against you for a sum of **Rs.47,04,348/-** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above AOP on **09-09-2021 at 10:30 A.M** in default of your appearance on that day the AOP will be heard and determined in your absence.

**A. VENKATESWARA RAO**
Advocate
D.No.44-45-35,
Narendra Nagar,
Visakhapatnam.
**Cell: 9441206458**



**IN THE HONOURABLE COURT OF THE JUDGE ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM.**
**FCOP 2027/2019**

**Between :**
**Nadigatla Prameela Bharathi ... Petitioner**
**And:**
**Nadigatla Surya Prakash Rao ... Respondent**

**NOTICE**

**To**
**Nadigatla Surya Prakash Rao**
**S/o. late N.P.Venkateswarlu, Hindu, 40 yrs,**
**Sarabannapalem Village, Koyyuru Mandal,**
**Visakhapatnam. W/as MPHEO at PHC,G .Madugula Village & Mandal, Visakhapatnam.**

Please take notice that the above named petitioner has instituted the above case against you and the same stands posted to **30.09.2021** for your appearance, on that day at 1**0.30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**K.DEEPIKA**
**K.Y. NAIDU,**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell No: 8121895506**

## వీడియో జర్నలిస్టు శివను పరామర్శించి 20వేలు నగదు అందజేసిన
# విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్



విశాఖపట్నం : రోబోటిక్ ఫిజియో థెరపీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీడియో జర్నలిస్ట్ శివ ప్రసాద్ నుస్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు, కార్యదర్శి దుర్గ ప్రసాద్, సత్య ప్రసాద్ లు వెళ్లి పరామర్శించారు..

అనంతరం శివ భార్యకు అసోసియేషన్ తరుపున 20వేలు నగదు అందజేశారు. 6 నెలల వరకు శివ కుటుంభం కు నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ కూడా ఇచ్చారు. భవిష్యత్తులో శివ ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అసోసియేషన్ అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. శివ వేగముగా కోలు కోవాలని శివప్రసాద్ కు ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులు తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గొడవలు చేసుకుంటే కుటుంబాలు చిన్నాభిన్నం
## సీఐ వెంకటరమణ



అచ్యుతాపురం : ప్రజలు ప్రతివిషయంలో గొడవలు చేసుకుంటే కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని యలమంచిలి సీఐ వెంకటరమణ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎస్ఐ ఉపేంద్రతో కలిసి మండలంలో తంతడి, వాడపాలెం గ్రామాలలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు స్వచ్ఛందంగా మానుకోవాలన్నారు. తుపాన్ లు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కోవిద్ నిబంధనలు పాటించాలన్నారు.

ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు ఉన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి
## రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం కు చెందిన పి.నాగేశ్వరరావు రూ.1,00,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో పి.నాగేశ్వరరావు పేరున అన్నదానం జరిపించ వలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినందించారు.

# ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు

మాకవరపాలెం : మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో ఈ-కేవైసి కోసం పక్కనున్న రోలుగుంట, కోటవురట్ల మండలాలకు ప్రజలు పరుగులు తీస్తున్నారు. బియ్యం కార్డుల్లో పేర్లు ఉన్న వారిలో 7353 మంది ఈ నెల 20లోగా ఈకేవైసి చేయించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. వీరిలో అత్యధికులు చిన్నపిల్లలు ఉండటంతో వీరికి ఈకేవైసి చేయించడానికి తల్లిదండ్రులు ఉదయం 6 గంటలకే ఆధార్ కేంద్రాల వద్ద క్యూలో నిల్చుంటున్నారు. 10 గంటల తర్వాత కేంద్రాలకు వెళ్లిన వారికి ఆ రోజు ఈకేవైసి కావడం లేదని అంటున్నారు. ఒక్కొక్క ఈకేవైసికి రూ.160 తీసుకుంటున్నారని, దీనికి తోడు రెండు మూడు సార్లు వెళ్లి రావాల్సి వస్తుండటంతో ఆటో చార్జీలతో ఇబ్బందులు పడుతున్నారు. 20వ తేదీలోగా ఈకేవైసి చేయించుకోకపోతే వచ్చే నెల నుంచి బియ్యం అందవని అధికారులు చెప్పడంతో ఆయా కార్డుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్.కొత్తూరు సచివాలయంలో ప్రందాగస్టు వేడుకలు



కొయ్యూరు : కొయ్యూరు మండలం ఆర్.కొత్తూరు సచివాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ కూడా నూకరాజు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలన్నారు. మన దేశంలో ఆర్మీ, మిలటరీ, పోలీస్ బలగాలు సరిహద్దు ప్రాంతంలో మన కోసం కాపలా కాస్తున్నారన్నారు. అలాగే ప్రతీ విద్యార్థి, ఒక సైనికుడులా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్పి.నాయుడు, పంచాయతీ సర్పంచ్ కె.అప్పారావు, ఉప సర్పంచ్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సొవ్వ పంచాయతీకి వెళ్ళు రోడ్డు అధ్వానంగా అస్తవ్యస్తంగా ప్రమాదకరంగా మారింది
## తక్షణమే దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి : కాంగ్రెస్ పార్టీ పాలకి ఆనంద్ డిమాండ్





పాడేరు : డుంబ్రిగుడా మండలం కిలో గూడా నుండి పంచాయతీ కి వెళ్ళు మార్గంలో సాగర గ్రామం పైన ఘాటి రోడ్డు వర్షం పడితే మాత్రం చిత్తడి అవుతున్న రోడ్లపై, ప్రజలు నరకం చూస్తున్నారని రోడ్డు చాలా అధ్వానంగా అస్తవ్యస్తంగా ప్రమాదకరంగా మారిందని లిడుంబ్రిగుడా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు పాలకి ఆనంద్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతలమయంతో రోడ్లపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని. ప్రజాప్రతినిధులు, అధికారులు శంకుస్థాపనలు చేసి రోడ్డు ప్రారంభించి సగం పనులు చేసి పనులు పూర్తి చేయడం మర్చిపోతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక సౌకర్యాలు మాత్రం ఇక్కడ లేవని. ఇక వర్షాలు పడ్డాయంటే, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారుతుందని. ఇక్కడ రోడ్డు నిర్మాణం కోసం ఒక ఏడాది ముందు శంకుస్థాపన చేసి మధ్యలో ఒకే వరుస బ్రౌజర్ లతో మట్టితో వేసి మెటల్స్ వేసి వొదిలేసారని. ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడంతో ఈ ప్రాంతం మొత్తం పెద్ద పెద్ద గుంతలు పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారని ఆయన తెలిపారు. పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి కొరవడిందని జనాభ పెరిగినా, దానికి తగ్గట్టు మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ఈ రోడ్డుని ఆధారపడి చాలా గ్రామాలు ఉన్నాయని అయినా ఏ అధికారి పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే స్పందించి ఈ రోడ్ల నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొవ్వ పంచాయితీ పొట్టంగి కృష్ణ గసభా పంచాయతీ కొర్రా రమేష్ వంతల నాగేష్ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూతో యోగాలైఫ్ సంస్థ ఎంఓయూ
## - ఆరు నెలల డిప్లమో కోర్సు నిర్వహణకు అనుమతి - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో యోగ లైఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగా ఆరు నెలల డిప్లమో ఇన్ యోగా కోర్సును నిర్వహించడానికి వర్సిటీ అనుమతించింది. బుధవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యోగా లైఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు కె.బాబురావులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నాణ్యత, విలువలకు ప్రాధాన్యత ఇస్తూ కోర్సు నిర్వహణ జరపాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా సంస్థ పనితీరు ఉండాలన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ వర్సిటీ సూచించిన విధంగా సిలబస్, శిక్షణ ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, సర్టిఫికేట్ జారీ ప్రక్రియను ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ విభాగం నిర్వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, అకడమిక్ డీన్ ఎన్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కోవిద్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కోవిద్ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఎంపీడీఓ కృష్ణ అన్నారు. బుధవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో.....

వైద్యాధికారిణి అలేఖ్య డిపిఎంఒ శ్రీధర్, సిహెచ్ఒ వేణుగోపాల్, హెచ్ ఎ అప్పలకొండ, హెచ్ ఎస్ ఎరుకునాయుడు, ఏఎన్ ఎంలు , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూలా నక్షత్రం సందర్భంగా
# కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున అనగా బుధవారం చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు అర్చకులు చల్లపల్లి ప్రసాద్ శర్మ, వడలి. నరసింహమూర్తి, ప్రయాగ రాంబాబు తదితరులు హెూమంను శాస్త్రోక్తంగా ప్రారంభించారు.పండితులు గణపతి పూజ,పుణ్యాహవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు, మూల మంత్ర జపములు పఠించారు.అనంతరం 11 గంటలకు పవిత్ర హెూమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు అందజేశారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల విస్తారక్ సమావేశం






విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల విస్తారక్ సమావేశం జరిగింది. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఉన్న వార్డులన్నిటిని మండలాలుగా విభజించి, ఆ మండలాలలో ఈ నెల 20, 21 వ తేదీలలో పార్టీలోని ముఖ్య నాయకులను విస్తారక్ లుగా నియమించి ఆ మండలాలను పర్యటించి మండలాల్లో బూత్ స్థాయి నుండి కార్యకర్తలను బలోపేతం చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు విశాఖపట్నం పార్లమెంట్ జిల్లాలో మండల పర్యటనలలో అవలంభించాల్సిన విధి విధానాలను కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానంద రెడ్డి, బీజేపీ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ నాయుడు, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కొప్పిశెట్టి, దామోదర్ యాదవ్, పాలిమేర శ్రీనివాస్, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థిని రమ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



కాకినాడ రూరల్ : గుంటూరులో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని రమ్యను విచక్షణా రహితంగా కత్తితో పొడిచి చంపిన శశి కృష్ణ ను కఠినంగా శిక్షించాలని, రమ్య కుటుంబానికి న్యాయం చేయాలని కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో స్థానిక అల్లూరి సెంటర్లో ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది.గ్రామంలో ఉన్న పెద్దలు, మహిళలు,చిన్న పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎస్సీ,ఎస్టీ మోనిటరింగ్ కమిటీ మెంబర్ అయితా బత్తుల రామేశ్వర్ రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజా,మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు రాంబాబు డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్.విజయ్ కుమార్, ఐద్వా నాయకులు నాగదేవి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో నేటికీ మహిళలు,విద్యార్థునులపై దాడులు జరగడం దారుణమన్నారు.ఆగస్టు 15న రాష్ట్ర రాజధాని దగ్గర ప్రాంతం గుంటూరులో నడిరోడ్డు మీద అమ్మాయిని కత్తితో పొడిచి చంపడం దారుణం అన్నారు.

# కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ



శ్రీకాకుళం : ఇరువర్గాల కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా సెప్టెంబర్ 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్టు సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యత శాతం తక్కువ కావడం, ఆర్థికంగా వెనుకబడి ఉండటం వలన ప్రజలకు చట్టాలపై, న్యాయవ్యవస్థపై సరైన అవగాహన లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అటువంటి వారికి చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని మార్గమని తెలిపారు. లోక్ అదాలత్ లో కోర్టులో పెండింగులో ఉన్న కేసులే కాకుండా, కోర్టుల వరకు రాని ప్రీలిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చని అన్నారు. జిల్లాలో 23వేలకు పైగా సివిల్, క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయని, వీటిలో రాజీచేసుకునే కేసులు దాదాపు 2వేలకు పైగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. సివిల్ కేసులు దాదాపు 11 వేలు ఉన్నాయని, వీటన్నింటిని లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు. వాహన ప్రమాదాల్లో కుటుంబ పెద్ద మరణించినట్లయితే అటువంటి కేసులను లోక్ అదాలత్ దృష్టికి తీసుకువస్తే ఇన్స్యూరెన్స్ కంపెనీలతో మాట్లాడి ఆ కుటుంబానికి తగిన నష్టపరిహారాన్ని 30 రోజుల్లోగా చెక్ రూపంలో మంజూరుచేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏదైనా కారణాల వలన 30 రోజుల్లోగా నష్టపరిహారం చెల్లించని కంపెనీపై ఆలస్యమైన కాలానికి తగిన వడ్డీతో చెల్లించే విధంగా లోక్ అదాలత్ చర్యలు చేపడుతుందని తెలిపారు. రెగ్యులర్ కోర్టులలో ఇటువంటి కేసులపై కనీసం ఏడాది సమయం పట్టే అవకాశముందని, అదే లోక్అదాలత్ ద్వారా ఒక రోజులోనే కేసును పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేసారు. సెక్షన్ 320సి.ఆర్.పి.సి పరిధిలోని అన్ని రకాల క్రిమినల్ కేసులను కూడా రాజీచేసుకోవచ్చని తెలిపారు. కక్షిదారుల్లో ఉండే వైషమ్యాలను పారద్రోలేందుకు కౌన్సిలింగ్ సెంటర్ నందు ఉచితంగా కౌన్సిలింగ్ ఇచ్చి మానవ సంబంధాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు.చిన్న చిన్న తగాదాలతో కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగడం వలన డబ్బు, సమయం వృధా అవుతుందన్నారు. అటువంటి వారందరకి లోక్ అదాలత్ చక్కని వేదికని దీన్ని ఆశ్రయించి ప్రతి ఒక్కరూ తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. సెప్టెంబర్ 11న జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని, న్యాయమూర్తులు లేనిచోట ఆన్ లైన్ ద్వారా కేసులు నమోదు చేసి ఆన్ లైన్ ద్వారానే కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కేసుల రాజీ అనంతరం లబ్ధిదారునికి ఆన్ లైన్ ద్వారానే చెల్లింపులు జరుగుతాయని వివరించారు. కావున దూర ప్రాంతాల్లో ఉన్నవారు, కోర్టులకు రాలేని వారందరూ ఆన్ లైన్ ద్వారా తమ కేసులను నమోదుచేసుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ను ఆశ్రయించేందుకు ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని, పూర్తిగా ఉచితంగా ఎటువంటి ఖర్చు లేకుండా అన్ని కేసులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక లావాదేవీలు, నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంటల్ కేసులు, ఇతరత్రా కేసుల నుండి బయటపడాలంటే రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు. గత లోక్ అదాలత్ నందు జిల్లాలో 2500కు పైగా కేసులను రాజీచేసుకోవడం జరిగిందని, రాబోయే లోక్ అదాలత్ నందు అంతకు మించి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి వివరించారు. న్యాయవ్యవస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.జయలక్ష్మి పాల్గొన్నారు.

### దిగువ ప్రాంత రైతులకు నీరు అందించేందుకు

# కళింగదళ్ రిజర్వాయర్ నీరు విడుదల

- రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు





శ్రీకాకుళం(మందస) : కళింగదళ్ రిజర్వాయర్ దిగువ ప్రాంత రైతులకు నీరు అందించే విదంగా రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మందస మండలంలో కళింగదళ్ రిజర్వాయర్ దగ్గరకు చేరుకుని వాటర్ స్టోరేజ్ విషయాలు తెలుసుకున్నారు. రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు ప్రతి రైతు యద విత్తనాలు చల్లాలని కోరారు. ప్రతి రైతు తన పంట పొలాలను ఈ క్రాఫ్ చేయించుకోవాలని కోరారు.

సెంటు భూమి కూడా వదల కుండా ఈ క్రాఫ్ చేయించాలని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ క్రాఫ్ విధానం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. స్థానిక నాయకులు కూడా రైతులకు ఈ క్రాఫ్ విదానంలో అవగాహన కల్పించాలని సూచించారు. భగవంతుని దయతో పంటలకు నీరు అందితే పరవాలేదని. ఒక వేల ప్రకృతి అనుకూలించక వర్షాలు పడక నీరు అందక పోతే పంటలు నష్టపోతే ప్రభుత్వం నుండి భీమా సౌకర్యం పొందాలంటే రైతులు తప్పకుండా ఈ క్రాఫ్ చేయించి ఉండాలని కాబట్టి ప్రతి రైతు ఈ క్రాఫ్ చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేచన్ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు, మందస మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్పీతో 42వ సీఆర్పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ సమావేశం

కాకినాడ : జిల్లా పోలీసు కార్యాలయం నందు 42వ సీఆర్పీఎఫ్ బెటాలియన్ కమాండెంట్ సతీష్ కుమార్, జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈసందర్భంగా ఎస్పీ, సీఆర్పీఎఫ్ కమాండెంట్ సతీష్ కుమార్‌తో ఏజెన్సీ ప్రాంత పోలీసు స్టేషన్‌లు అయిన మారేడుమిల్లి, డొంకరాయి, వై.రామవరం,చింతూరు, మోతు గూడెం, ఎటపాకలలో నిర్వహించ బడుచున్న సీఆర్పీఎఫ్ క్యాంపుల వివరాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలీసు స్టేషన్‌ల భద్రత కై తీసుకుంటున్న చర్యలపై కమాండెంట్‌తో చర్చించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కరణం కుమార్,42వ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ 21/సిజి.సంథిల్ కుమార్‌లు పాల్గొన్నారు.



# విశాఖ సురక్షితం..ఉపద్రవం ఉత్తదే

**జా**తీయ సముద్ర అధ్యయన సంస్థ (ఎన్ఐఒ) విశ్రాంత శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులునియో-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషియనోగ్రఫీ సముద్రమట్టానికి 25 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో వైజాగ్ నాసా చెబుతున్న నీటి మట్టం పెరుగుదల 0.53 మీటర్లు మాత్రమే అది కూడా ఎప్పుడో వందేళ్ల తరువాత దీనివల్ల నగరం మునిగిపోయే ప్రమాదం ఏమాత్రం లేదంటున్న శాస్త్రవేత్తలు తీరం కోతకు గురి కావడం ప్రపంచవ్యాప్తంగా సర్వ సాధారణమే నివారణ చర్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని సముద్ర తీర ప్రాంతాల్లో అత్యంత సురక్షిత నగరాల్లో విశాఖ ముందు వరుసలో ఉంటుంది. వందేళ్ల తర్వాత ఒకటి రెండు అడుగులు సముద్రమట్టం పెరిగినా ముంపునకు గురవుతుందన్న ఆందోళనైతే ఏమాత్రం లేదు.. ఇదీ జాతీయ సముద్ర అధ్యయన సంస్థ(ఎన్ఐఓ) విశ్రాంత శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు తేల్చి చెబుతున్న మాట.

'నాసా' అధ్యయనం ప్రకారం సముద్ర మట్టం పెరుగుతుందన్న ఆందోళన ఉన్నప్పటికీ అది స్వల్పంగా ముందుకు చొచ్చుకు వచ్చే వరకు మాత్రమే ప్రభావం ఉంటుంది కానీ విశాఖకు ముంపు ముప్పు ఉందన్న అవాస్తవ ప్రచారాలను ఎవరూ విశ్వసించవద్దని సూచిస్తున్నారు. భూతాపంతో.. నానాటికీ పెరుగుతున్న భూతాపం మానవాళిని అంపశయ్యపై ఉంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టాలు పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి నియమించిన కమిటీ (ఐపీసీసీ) తాజా నివేదికలో వెల్లడించింది. భూతాపం వల్ల ఉత్తర ధృవంలోని ఆర్కిటిక్ సముద్రంలో పలకలు క్రమంగా కరుగుతూ నీరుగా మారి సముద్రంలో చేరుతున్నాయని, దీనివల్ల నీటి మట్టాలు క్రమంగా పెరుగుతాయని పేర్కొంది.

సముద్ర మట్టాలు పెరగడం వల్ల 2100 సంవత్సరంలో దేశంలోని కొచ్చి, భావ్‌నగర్, ముంబై, మంగళూరు, చెన్నైతో పాటు విశాఖపట్నంలోనూ సముద్ర మట్టాలు పెరిగే ముప్పు ఉందని హెచ్చరించింది.

అయితే దీన్ని పట్టుకుని విష కథనాలు వండి వార్చేస్తూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేలా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అసలు నాసా చెప్పిన నిజమేంటి..?**

**విశాఖకు నిజంగానే ఉపద్రవం ఉందా?**

**అనే విషయాలను ఓసారి పరిశీలిద్దాం**

**నాసా ఏం చెప్పిందంటే..?**

1988 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతల్లో మార్పులు, సముద్ర స్థితిగతులు, కర్బన ఉద్గారాలు మొదలైన అంశాలపై ఐపీసీసీ అధ్యయనం చేసి ఐక్యరాజ్యసమితికి నివేదిక అందిస్తోంది. విశ్వవ్యాప్తంగా భూతాపం పెరుగుతుండటం వల్ల భవిష్యత్తులో మానవాళికి పెనుముప్పు ఎదురుకానుందని ఈ ఏడాది సర్వేలో హెచ్చరించింది. హిమనీ నదాలు కరిగి సముద్రంలో కలుస్తుండటం ఒక పరిణామమైతే, రుతుపవనాల్లో మార్పులు, భారీ తుపాన్లు కారణంగా వరదనీరు సముద్రంలోకి భారీగా చేరి నీటి మట్టాలు పెరగనున్నాయి. ఈ క్రమంలో విశాఖపట్నంలో రానున్న వందేళ్లలో 1.77 అడుగుల ఎత్తున సముద్ర నీటి మట్టం పెరిగే అవకాశం ఉందన్నది సారాంశం.

**విశాఖలో వాస్తవమేంటి..?**

నాసా చెప్పింది నిజమే. గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్రం ఉప్పొంగనుంది. ఫలితంగా మట్టాలు పెరిగి ముందుకు చొచ్చుకొచ్చే ప్రమాదం ఉంది. 2019లో ఎన్ఐవో నిర్వహించిన అధ్యయనం ప్రకారం 2100 నాటికి ప్రస్తుత సముద్ర మట్టం కంటే 70 సెంటీమీటర్లు పెరిగే సూచనలున్నాయని వెల్లడించింది. ఇదే విషయాన్ని ఐపీసీసీ స్పష్టం చేసింది. ఇదే జరిగితే కోస్తా తీరంలో వందల కిలోమీటర్లు కోతకు



గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

అయితే మరో 500 లేదా 600 ఏళ్ల వరకూ విశాఖకు ముంపు ముప్పు లేదన్నది స్పష్టమవుతోంది.

ఎందుకంటే విశాఖ నగరం సముద్ర మట్టానికి 25 మీటర్ల ఎత్తులో ఉంది. వందేళ్ల తర్వాత నీటి మట్టం పెరిగేది కేవలం 1.77 అడుగులు. అంటే 0.532 మీటర్లు మాత్రమే. . దీనివల్ల విశాఖ మునిగిపోయే ప్రమాదం ఏమాత్రం లేదని శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు స్పష్టం చేస్తున్నారు. తీరం కోతకు గురవడం సాధారణమని పేర్కొంటున్నారు. విశాఖకు భూకంపాలు, సునామీలు వచ్చే ప్రమాదాలు లేవు. టెక్టానిక్స్ ప్రకారం లక్షల సంవత్సరాలకు జరగవచ్చన్నది ఒక అంచనా మాత్రమేనని చెబుతున్నారు.

**తీరం ఎందుకు కోతకు గురవుతుంది..?**

పరిశ్రమలు, వాహనాలు, యంత్రాల నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ లాంటి వాయువులు భూ ఉపరితల వాతావరణంలో వలయంలా ఏర్పడ్డాయి. ఈ వలయం భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన ఉష్ణోగ్రతను బంధించేయడాన్ని గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అంటారు. దీనివల్ల భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోయి వాతావరణం వేడెక్కుతోంది. దీన్నే గ్లోబల్ వార్మింగ్ అని చెబుతారు.

పోర్టులు, రిగ్గులు, హార్బర్లు కారణంగా సముద్రంలో సహజసిద్ధంగా ఉన్న నీటి గమనంపై ప్రభావితం చూపుతున్నాయి. దీనివల్ల ఇసుక ప్రవాహానికి అవరోధం ఏర్పడి కొన్ని తీరాల్లో మేట వేయడం, మరికొన్ని తీరాలు కోతకు గురవడం జరుగుతున్నాయి. దీంతో పాటు వరదలు, హిమనీ నదాల నుంచి నీటి ప్రవాహం పెరుగుతుండటం వల్ల సముద్ర మట్టం పెరుగుతోంది.

**ఆ నివేదిక ఓ అంచనా మాత్రమే..**

ఐపీసీసీ నివేదికలు కేవలం వాతావరణంలో మార్పులను తెలుసుకునేందుకు ఉపయోగపడతాయే కానీ శాస్త్రీయపరంగా రుజువైనవి కాదన్న విషయం ప్రతి ఒక్కరూ గమనించాలి. గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగే అవకాశాలున్నాయి. అదంతా దీర్ఘకాలిక ప్రభావం. ఇప్పటికిప్పుడు విశాఖ మునిగిపోయేంత ప్రమాదమేమీ లేదు. పైగా సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉండటం వల్ల అలాంటి భయాందోళనలు అనవసరం. హిమనీ నదాలు కరగడం వల్ల వచ్చే నీరు మయన్మార్ తీరంపై ముందుగా ప్రభావం చూపుతుంది. దీనివల్ల పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు ఇబ్బంది ఉంటుంది తప్ప ఆంధ్రప్రదేశ్, తమిళనాడుపై ప్రభావం తక్కువగా ఉంటుంది. ఓ సంస్థ నివేదికను పట్టుకుని ఇప్పటికిప్పుడు విశాఖ మునిగిపోతుందని ఎందుకు ప్రచారం చేస్తున్నారో అర్థం కావడంలేదు.

**ప్రొ.సునీత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెట్రాలజీ, ఓషనోగ్రఫీ పూర్వ హెచ్ఓడీ**

**తీర భద్రతకు ప్రమాదం లేదు**

కోస్తా తీరంలో 2000 మీటర్ల వరకూ జరుగుతున్న పరిణామాలు, సముద్రంలో మార్పులపై పరిశోధనలు జరుగుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఏటా కొద్ది సెం.మీ. మేర సముద్ర మట్టం పెరుగుతుంది. దీనివల్ల తీరం కోతకు గురవుతుంది తప్ప నగరం మునిగిపోయేంత ప్రమాదం ఉండదు. ఎప్పుడో వందేళ్లకు సముద్రం కొంత ముందుకు వచ్చినా బీచ్ రోడ్డు వరకూ వచ్చే ఆస్కారం ఉంది తప్ప నగరంలోకి చొచ్చుకు రాదన్న విషయాన్ని ప్రజలు గమనించాలి. గ్లోబల్ వార్మింగ్ మూలంగా తీరంలోని పారాదీప్, బంగ్లాదేశ్ తీరాలు ఎక్కువ కోతకు గురవుతాయి. తూర్పు కనుమలు ఉండటం వల్ల విశాఖ నగరానికి, తీర భద్రతకు ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదు....

**డా. కేఎస్ఆర్ మూర్తి, ఎన్ఐఓ రిటైర్డ్ సైంటిస్ట్**

**కోతను నియంత్రించే అవకాశాలున్నాయా?**

తీరం కోతను నియంత్రించేందుకు అనేక అవకాశాలున్నాయి. దీనిపై చాలా అధ్యయనాలు జరిగాయి. ఆ ప్రాంత తీరం, భౌగోళిక, సముద్రం పరిస్థితులను అనుసరించి వివిధ పద్ధతులను అవలంబిస్తుంటారు. ప్రస్తుతం విశాఖ తీరంలో డ్రెడ్జింగ్ చేపడుతున్నారు. కోతకు గురికాకుండా చాలా ప్రాంతాల్లో సీ వాల్స్ (సముద్రపు గోడలు) నిర్మిస్తున్నారు. బీచ్ ఫ్రంట్ రీ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఆర్కే బీచ్‌లో 3 కి.మీ. మేర సీవాల్ నిర్మించేందుకు జీవీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి సీఆర్‌జెడ్ అనుమతులు రావాల్సి ఉంది. కోతను నియంత్రించేందుకు అనుసరిస్తున్న వివిధ పద్ధతులు ఇవీ..

**గ్రోయెన్స్:** సముద్ర ప్రవాహ అవక్షేప కదలికలను పరిమితం చేస్తూ కోతకు గురవుతుండగా ఏర్పాటు చేసే దృఢమైన హైడ్రాలిక్ నిర్మాణమిది. చెక్క, కాంక్రీట్ లేదా రాతితో గ్రోయెన్స్ నిర్మిస్తారు. స్పెయిన్‌లోని కేటలోనియా, నెదర్లాండ్స్, ఇంగ్లండ్, బ్రిటిష్ కొలంబియా, పోలాండ్ బీచ్‌లలో ఏర్పాటు చేశారు.

**కర్వ్‌డ్ సీ వాల్:** అలల తీవ్రతను తగ్గించి తీరం కోతకు గురికాకుండా కర్వ్‌డ్ సీ వాల్స్ నిర్మిస్తారు. వక్రంగా ఉండే ఈ గోడలు కెరటాల తీవ్రతను బలహీనపరచడం ద్వారా ఇసుక కొట్టుకుపోకుండా నియంత్రిస్తుంది. ఫలితంగా తీరం కోతకు గురికాదు. యూకే, పోలాండ్‌లోని బీచ్‌లలో వీటిని నిర్మించారు. మౌండ్ సీవాల్: కాంక్రీట్ బ్లాక్స్, రాళ్లతో తక్కువ ధరతో వీటిని నిర్మించవచ్చు. ఈ బ్లాక్స్‌ను అలలు తాకి.. బ్లాక్స్ మధ్యలో ఉన్న ఖాళీల్లోకి వెళ్లడం వల్ల వాటి తీవ్రత పూర్తిగా తగ్గిపోతుంది. ఫలితంగా తీరం కోతకు గురికాకుండా ఉంటుంది. ఇవి నెదర్లాండ్స్, ఇంగ్లండ్ తీరాల్లో ఉన్నాయి. **బ్రేక్ వాటర్:** అలలను ఒడ్డుకు చేరకముందే చీల్చడం వల్ల వాటి తీవ్రత తగ్గి సముద్రం ప్రశాంతంగా ఉంటుంది. ఫలితంగా కోత సమస్యను దూరం చేసుకోవచ్చు. ఇందుకు బ్రేక్‌వాటర్ సిస్టమ్‌ను అవలంబిస్తున్నారు. రాళ్లు, కాంక్రీట్ దిమ్మెలతోనూ ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఇవి విశాఖ ఫిషింగ్ హార్బర్ సమీపంలోనూ, పోర్టు పరిసరాల్లో ఉన్నాయి. వెర్టికల్ సీ వాల్: సముద్రంలో ఆటుపోట్ల సమయంలో తరంగాల ఉధృతిని తట్టుకునేందుకు వీటిని నిర్మిస్తారు. భారీ అలలను కూడా నియంత్రించగల సామర్థ్యం వెర్టికల్ సీ వాల్స్‌కి ఉంటుంది. ఇవి ప్రస్తుతం ఆస్ట్రేలియా, ముంబై తీరాల్లో ఉన్నాయి.








# గోవులకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్టే

- గోవులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- భారతదేశం మనకు ఇచ్చిన గొప్ప వారసత్వ సంపద గోవులే
- తొలి పావంచం దగ్గర జెర్సీ, సంకరజాతి కోడెదూడలను వదిలితే చర్యలు తప్పవు
- రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం : గోవులకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్టేనని భారతదేశం మనకు ఇచ్చిన గొప్ప వారసత్వ సంపద గోవులేనని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈనేపథ్యంలో మంత్రి సింహాచలం కొండకింద తాత్కాలిక షెల్టర్ లో ఉంచిన జెర్సీ , సంకరజాతి కోడెదూడలను మంత్రి పరిశీలించారు. గోశాలలోని పరిసరాలు, గోవులకు అందుతున్న సౌకర్యాలపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఈక్రమంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సృష్టిలో తల్లి నుంచి వేరుపడిన ఏ జీవీ తట్టుకోలేదని.. దూడలు ఇందుకు మినహాయింపు కాదన్నారు. దేవుడికి కోడె దూడలు, జెర్సీ దూడలు, అనారోగ్యంతో ఉన్న దూడలను దానం చేయడం తగదని మంత్రి అన్నారు. లిఇంట్లో దేవుడికి నైవేద్యం పెట్టిన విధంగానే దేవుడికి ఆరోగ్యకరమైన దేశవాళీ దూడలను దానం ఇవ్వాలని దాతలకు మంత్రి సూచించారు.లి గోదానం చేసిన దాతలు దేవస్థానం నుంచి రసీదు తీసుకోవాలని.. రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అధికారులు కూడా దూడలకు ఎండు గడ్డి కాకుండా.. పచ్చ గడ్డి పెట్టాలని అన్నారు. సింహాచల క్షేత్రానికి వేల ఎకరాల భూమి ఉంది కాబట్టి విశాలమైన స్థలంలోకి గోశాలను మార్చాలని అధికారులను ఆదేశించారు. తొలి పావంచం దగ్గర జెర్సీ, సంకరజాతి కోడెదూడలను వదిలితే చర్యలు తప్పవని మంత్రి అన్నారు. గోవులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి ఈసందర్భంగా అన్నారు. గోవులను కూడా రాజకీయాలకు వాడు కోవడం విపక్షాలకు సరికాదన్నారు.

గోవులు, దేవాలయానికి సంబంధించిన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని మంత్రి అన్నారు.గోవుల విషయంలో పోలీసు, దేవస్థానం, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖవారు సమన్వయంతో పనిచేయాలన్నారు.

జెర్సీ కోడెదూలను యజమా నులు విడిచిపెట్టరాదంటూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రచారం చేస్తామని మంత్రి చెప్పారు. ఈ పర్యటనలో దేవస్థానం ఈవో సూర్యకళ, గోశాల ఇంఛార్జి, అధికారులు పాల్గొన్నారు.

# విశాఖను సరికొత్త వస్త్ర ప్రపంచం లోకి అంబటి సిల్క్స్



విశాఖ సిటీ : గత రెండేళ్లుగా మహిళా లోకాన్ని తన వస్త్ర సంపద తో ఆకట్టుకుంటున్న అంబటీ సిల్క్స్ మరింత సుందరంగా లెహేంగా మరియు గాగ్రాస్ ప్రత్యేక షోరూం ను ప్రారంభించింది. కాంజీవరం ,బనారస్ చీరలను సరికొత్త గా , జరి మరియు స్వచ్ఛమైన పట్టు చీరలను భారత దేశం నలుమూలల నుండి తీసుకొచ్చి విశాఖ లో ఒక బ్రాండ్ గా మారిన సిరిపురం లోని అంబటీ సిల్క్స్ యువతులకు స్వాగతం పలుకుతూ ఈ షోరూం ఒక పట్టు ఫాషన్ కి లాండ్మార్క్ కాబోతుందని డైరెక్టర్ రామ కృష్ణ (రామ్ ) తెలిపారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ విశాఖ లో ఇలాంటి ప్రత్యేకమైన వస్త్ర షోరూంలు చాల అరుదుగా ఉంటాయని, ఎంతో అత్యున్న తమైన వస్త్రాలను అందించి మరింత పేరు తో ముందుగు వెళ్లాలని ఆకాంక్షిచారు. విశాఖ ఎం.పీ ఎం.వీ.వీ సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ లో ఎంతో మంది పర్యాటకులు వొస్తూ ఉంటారని, అలాగే సినిమా షూటింగులు కూడా ఎక్కువ జరుగుతూ ఉంటాయి కనుక అందరికి అంబటీ ఒక మంచి వేదిక కానుందని అన్నారు.నెడ్ క్యాప్ చైర్మన్ కే.కే రాజు మాట్లాడుతూ వీ ఐ పీ రోడ్ లో ప్రతి వీ ఐ పీ అంబటి సిల్క్స్ కు పెద్ద ఫ్యాన్ అని,ఇప్పుడు యువతులు కూడా ఫాన్స్ అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, స్మార్ట్ సిటీ వెల్ఫేర్ డెవలప్మెంట్ చైర్మన్ జీ.వీ,పాత్రుడు మరియు సినీ నిర్మాత వీరుమామ పాల్గొన్నారు.

# 20న గీతం 'వర్శిటీ' 12వ స్నాతకోత్సవం ఏర్పాట్ల పై వైస్ ఛాన్సలర్ సమీక్ష

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు 20వ తేదీన నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లపై బుధ వారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమీక్ష జరిపారు. ఈ ఏడాది స్నాతకోత్సవాన్ని వర్చ్యువల్ మరియు కొద్ది పాటి పరిశోధక విద్యార్థులు, వివిధ కోర్సులలో ర్యాంకులు సాధించిన వారి ప్రత్యక్ష హజరుతో మిశ్రమంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. గీతం స్నాతకోత్సవానికి 1800 మందికిపైగా విద్యార్థులు పేర్లను నమ్మోదు చేసుకున్నారని, వారిలో ర్యాంకులు సాధించిన వారు, పిహెచ్ డి అవార్డు గ్రహీతలు ప్రత్యక్షంగా హజరు కావడానికి ఆసక్తి కనబరిచారని విసి తెలిపారు. కోవిడ్19 నిబంధనల దృష్ట్యా మ్మెత్తం 150 మందికి మించకుండా స్నాతకోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ ఏడాది స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా గీతం ఛాన్సలర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వీరేంద్ర సింగ్ చౌహన్ హజరై పట్టభద్రులను ఉద్దేశించి స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారని విసి వెల్లడించారు. సమావేశంలో గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.




# న్యాయ సలహా మేరకే దుకాణాలు అప్పగింత

## ఈ అంశాన్ని వాయిదా వేసిన చైర్‌పర్సన్





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం బుధవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జరిగింది. 143 దుకాణాలను గుత్తేదారులకు ఇచ్చే అంశంపై వాయిదా వేశామని తెలిపారు. ఈ అంశంపై న్యాయ సలహా కోరామని, న్యాయ సలహా వచ్చిన తర్వాత ఆయా దుకాణాలను గుత్తేదారులకు అప్పగించే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

143 దుకాణాలు నుండి తొమ్మిది కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని, ఈ బకాయిలు గుత్తేదారులు నుండి వసూలు చేయాలని స్థాయి సంఘం నిర్ణయించిందని, నిధులు వసూలు అయిన తర్వాత న్యాయ సలహా, స్థాయి సంఘం సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామని అంతవరకూ ఈ అంశము వాయిదా వేస్తున్నట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు, అదనపు కమిషనర్ అవ్వారి వెంకట రమణి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, కార్యదర్శి లావణ్య, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com